


# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891- 2844000

3 to 9 ఏప్రిల్ 2022

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan

సంపుటి : 1 | సంచిక : 9 | పేజీలు :6


● ఏయూ వేదికగా

# క్యాంపస్ కాప్స్



## క్యాంపస్ కాప్స్‌తో మహిళలు, విద్యార్థినులకు భద్రత, భరోసా

**రాష్ట్రంలో తొలిసారిగా ఏయూలో ప్రారంభం**

**రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ వెల్లడి**

**హాజరైన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి**

**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** మహిళలు, విద్యార్థినులకు మరింత బధ్రత, భరో సాను కల్పించే విధంగా ఏర్పాటు చేసిన క్యాంపస్ కాప్స్‌ను ఏయూలో ప్రారంభించారు. రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ దీనికి సంబంధించిన టీ షర్ట్‌లను ఆవిష్కరిం చి, విద్యార్థినులకు అందజేశారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి పద్మ మాట్లాడు తూ రాష్ట్రంలో తొలిసారిగా దీనిని ఏయూ వేదికగా ప్రారంభించడం జరిగిందన్నారు. తద్వారా క్యాంపస్ కాప్స్‌గా ఉన్న విద్యార్థినులు తమ వయస్సు కలిగిన విద్యార్థులతో వారి సమస్యలను తెలుసుకోవడానికి, సమస్యల పరిష్కా రానికి ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుం దన్నారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి. జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో విద్యార్థినులకు, మహి ళలకు పూర్తిస్థాయిలో బధ్రతను, ఆత్మ స్థైర్యాన్ని పెంచే విధంగా వీరు సేవలు అందిస్తారన్నారు. ఏయూ మహిళా అధ్యయన కేంద్రం సంచాలకులు డాక్టర్ పి.ఉష, మహిళా కమీషన్ సభ్యులు గెడ్డం ఉమ, ఏసిపి ప్రేమ్ కాజల్, ఏయూ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ సంపాదకత్వం వహించిన తెలుగు సాహిత్యం, ప్రజలు, చరిత్ర సమాజం పుస్తకాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆవిష్కరించారు . ఈసందర్భంగా ఆచార్య లక్ష్మీ ప్రసాద్ ను ముఖ్యమంత్రి దంపతులు అభినందించారు .

## యువత ప్రతిభను ప్రస్ఫుటపరచే వేదిక మెగా జాబ్‌మేళా




యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి చర్యలు చేపట్టారు. ఇందుకు ఏప్రిల్ 23,24న ఏయూలో మెగా జాబ్ మేళా నిర్వహించ నున్నారు. ఇందులో భాగంగా వివిధ కంపెనీల హెచ్ ఆర్ మేనేజర్లతో వర్చువల్ విధానంలో సమావేశమయ్యారు.

వివరాలు 5 వ పేజీలో

## స్టార్టప్ కాంపిటేషన్‌లో ఏయూకు మూడో స్థానం



**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** టై యూనివర్సిటీ గ్లోబల్ పిచ్ కాలిఫోర్నియా నిర్వహించిన స్టార్టప్ కాంపిటేషన్స్‌లో ఆంధ్ర విశ్వవిద్యాలయానికి ప్రత్యేక గుర్తింపు దక్కిం ది. ఏయూ ఇంక్యూ బేషన్ సెంటర్ ద్వారా ఎడ్యుమూన్ విద్యా సంబంధిత స్టార్టప్ మూడో స్థానంలో నిలిచి సత్తా చాటింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి ఎడ్యుమూన్ నిర్వహకులు వికాస్ కాపుగంటి, మహేందర్ పొన్నాడలను అభినందిం చారు. టై యూనివర్సిటీ గ్లోబల్ పిచ్ కాలిఫోర్నియా ప్రపంచ వ్యాప్తంగా ఎడ్యుకేషన్ రంగంలో వినూత్న స్టార్టప్‌లు ఎంపిక పోటీలు నిర్వహించింది. ఈ పోటీల్లో ప్రపంచ వ్యాప్తంగా 24 దేశాలకు చెందిన 1451 స్టార్టప్‌లు నమోదు చేసుకున్నాయి. ఇందులో ప్రపంచ వ్యాప్తంగా 90 స్టార్ట్‌అప్‌లు ఉత్తమ స్టార్టప్‌లుగా నిలిచాయి. ఏపీకి చెందిన పలు కేంద్ర, రాష్ట్ర విద్యాలయాలు, ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్‌లు ఈ పోటీల్లో తమ స్టార్టప్‌లను ప్రదర్శించాయి. ఐతే ఇందులో మూడు స్టార్టప్‌లు ఉత్తమమైనవిగా ఎంపిక కాగా అందులో ఆంధ్ర విశ్వవిద్యాలయం స్టార్టప్ తృతీయ స్థానంలో నిలిచి సత్తా చాటింది.

## ఏయూ వీసీకి సేవా స్పందన పురస్కారం



**ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డికి పురస్కారం అందజేస్తున్న ఈదా ఇంటర్నేషనల్ చైర్మన్ ఈదా శ్యామ్యూల్ రెడ్డి**

**ఏయూ న్యూస్, ఏప్రిల్ :**ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డికి సేవా స్పందన పురస్కారం లభిం చింది. బుధవారం స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ చైర్మన్ ఈదా శామ్యూల్ రెడ్డి స్వయంగా వీసీ ప్రసాద రెడ్డికి

మిగతా 2 వ పేజీలో




**ఏయూ ఐఏఎస్ఈపై ప్రత్యేక కథనం**

వివరాలు 4 వ పేజీలో

## ఏయూను సందర్శించిన మహిళా కమీషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ

**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని రాష్ట్ర మహిళా కమీషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డిపద్మ ఏప్రిల్ 6న సందర్శించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి కార్యాలయం లో సమావేశమయ్యారు. మహిళా కమీషన్ చేపడుతున్న ప్రతీ కార్యక్రమంలో ఏయూ అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా కమీషన్ చేపట్టే ప్రతీ నూతన కార్యక్రమాన్ని ఏయూలో ప్రారంభించి, ఆదర్శంగా నిలవడం అభినందనీయమన్నారు.

ఈ సంద ర్భంగా వర్సిటీ తరపున వాసిరెడ్డి పద్మను వీసీ ప్రసాదరెడ్డి సత్కరించారు. కార్య క్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, మహిళా అధ్యయన కేంద్రం సంచాలకులు డాక్టర్ పి.ఉష, హెచ్‌ఆర్‌డిసి సంచాల కులు డాక్టర్ ఎన్.ఏ.డి పాల్ తదితరులు పాల్గొన్నారు.



## యోగా గురువుకు ఏయూ వీసీ సత్కారం



**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ప్రముఖ యోగా గురువు బగాది పాపారావును ఏయూ వీసీ పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఘనంగా సత్కరించారు. ఏప్రిల్ 8న వీసీ ఛాంబర్‌లో దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి సమాజానికి యోగా ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఇందుకు యోగా గురువు పాపారావు చేస్తున్న సేవలను సమాజం పట్ల మరింత విస్తృతపరచాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళింగ వెల్ఫేర్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బెందాళం పద్మావతి, వైసీపీ నాయకురాలు మొండెం పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## పరిపాలనా దక్షుడు

# బాబూ జగ్జీవన్‌రామ్

### ఏయూలో జగజ్జీవన్‌రామ్‌కు సముచిత స్థానం
### వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి
### ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు



**ఏయూ న్యూస్, మార్చి :** సమగ్రత కలిగి న పరిపాలనా దక్షునిగా బాబు జగ్జీవన్‌రామ్ నిలుస్తారని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం ఉదయం ఏయూలోని ఆయన విగ్రహానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు. దేశంలో అత్యున్నత పదవులను చేపట్టి, వాటిని సమర్థవంతంగా నిర్వహించి, తన పరిపాలనా దక్షతతో జగ్జీవన్‌రామ్ దేశానికి ఖ్యాతి తెచ్చారన్నారు. దార్శనిక ఆలోచనలతో ఆయన తీసుకున్న నిర్ణయాలు, అమలు చేసిన విధానాలు దేశ ప్రజలకుఎంతో ఉపయుక్తంగా నిలచా యన్నారు. ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత మాట్లాడుతూ జాతీయతా భావంతో ఆయన పని చేసారన్నారు. దేశం ప్రధానం అనే విధంగా ఆయ న చేపట్టిన పదవుల్లో పారదర్శ కంగా, దార్శనికంగా సేవలు అందించారని గుర్తుచేసారు. ఏయూ ఆచార్యులు టి.వెంకట క్రిష్ణ సంక లనం చేసిన పుస్తకం 'బాబు జగ్జీ వన్‌రామ్ జీవిత ఘట్టాల సంచిక'ను వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ఆవిష్కరిం చారు. ఏయూ రిజి స్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య కె.శ్రీనివాసరావు, పి. రాజేంద్ర కర్మార్కర్, కె. విశ్వేస్వర రావు, డీన్‌లు ఆచార్య ఎన్.సత్యనారాయణ, ఎన్.ఏ.డి పాల్, టి. షారోన్‌రాజు, ఎన్. విజ య్‌మోహన్, ఎన్. కిషోర్ బాబు, టి.వెంకట క్రిష్ణ, వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థు లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విజిలెన్స్ అధికారిగా మహ్మద్ ఖాన్

### అభినందించిన వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి

**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఆంధ్ర విశ్వ విద్యాలయం విజిలెన్స్ అధికారిగా చీఫ్ సెక్యూరిటీ అధికారి మహ్మద్ ఖాను నియమితుల య్యారు. ఏప్రిల్ 8న వైస్ ఛాన్సలర్ ఛాంబర్ లో ఏయూరిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణ మోహన్ ఖాన్‌కు ఉత్తర్వు లు అందజేశారు. ఈ సంద ర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి ఖాన్‌ను అభినందించారు.



## ఏయూ వీసీకి సేవా స్పందన పురస్కారం

మొదటి పేజీ తరువాయి

సేవా స్పందన పురస్కారం 2022 ను అందజేశారు. సమాజ శ్రేయస్సుకు అందిస్తున్న కృషికి, సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అందజేశారు. కార్యక్రమంలో మహిళా కమీషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ, స్పందన ఈదా ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళలకు రక్షణగా దిశ యాప్

### ఏయూ దుర్గాబాయ్ దేశ్ ముఖ్ సెంటర్ ఫర్ ఉమెన్ స్టడీస్ డైరెక్టర్ డాక్టర్ ఉష



**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టర్ దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ సెంటర్ ఫర్ ఉమెన్ స్టడీస్(యుజీసీ) ఆధ్వర్యంలో దిశ యాప్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సెంటర్ డైరెక్టర్ డాక్టర్ పి. ఉష మాట్లాడు తూ దిశ యాప్ మహిళలకు రక్షణ గా నిలుస్తుందన్నారు. ప్రిన్సిపల్ ఇన్విస్టిగేటర్‌గా సీహెచ్ ఉషారాణి, రీసర్చ్ అసిస్టెంట్‌గా యాక్షన్ రీసెర్చ్ ప్రాజెక్టు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ఉమెన్ సేఫ్టీ అండ్ ఎంపవమెంట్ గవర్నమెంట్ ఇనిషియేటివ్‌లో భాగంగా పాడేరు డివిజన్‌లో నాలుగు మండలాలు తీసుకొని దిశ యాప్‌పై అవగాహన కల్పిస్తామన్నారు. మత్రిపాలెం, చింతపల్లి, పాడేరు, అరకులో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో దిశ యాప్ డౌన్ లోడ్ చేసుకోవడం, దానిని వినియోగించడంపై అవగాహన కల్పించామన్నారు. విద్యార్థినిలు, మహిళలపై జరుగుతున్న పలు రకాల దాడులు, హింసాత్మక సంఘటనలు, సైబర్ క్రైమ్ మానవ అక్రమ రవాణా, గృహహింస, మహిళలకు సంబంధించిన ప్రత్యేక హక్కులు, చట్టాలు రక్షణ హెల్ప్ లైన్ నెంబర్ల గురించి డాక్టర్‌పి.ఉష తెలియజేశారు. మహిళా సాధికారతకు కావలసిన ఉన్నత విద్య కమ్యూని కేషన్ వ్యక్తి వికాసం కంప్యూటర్ స్కిల్స్ తెలుసుకోవాలన్నారు. అరకు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భరత్ కుమార్ నాయక్, మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## అడుగడుగునా వర్సిటీ కనిపించింది

**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఆంధ్రా విశ్వవిద్యాలయాన్ని విలువలు పంచే దేవాలయంగా వంగుటూరి వెంకటరామయ్య అభివర్ణించారు. ఈ వారం **పూర్వ విద్యార్థితో ఒక మాట** శీర్షికలో భాగంగా తన అనుభవాలను ఏయూ లుక్స్‌తో పంచుకున్నారు. 1948-50 మధ్య కాలంలో ఆయన ఫిలాసఫీ గ్రాడ్యుయేషన్ విద్యను అభ్యసించారు. అనంతరం ఎకనామిక్స్‌లో కూడా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ఆయన తన 92 సంవత్సరాల జీవన పయనంలో ప్రతి అడుగులోనూ వర్సిటీ నేర్పిన విలువలూ విజ్ఞానమే కనిపిస్తాయన్నారు.

### సర్వేపల్లి వద్ద విలువలు నేర్చుకున్నా

ఆంధ్ర విశ్వవిద్యాలయానికి ఉపకులపతిగా సేవలందించిన ఓ విద్యావేత్త అఖండ భారతావనికి ద్వితీయ రాష్ట్రపతిగా సేవలందించడం చాలా గర్వకా రణం. ఆఘనత కేవలం ఆంధ్ర విశ్వవిద్యాలయానికే దక్కింది. ఏయూలో 1931-36 మధ్య ఉపకులపతిగా సేవలందించిన విద్యావేత్త, తత్వ వేత్త ఐన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ భారత రాష్ట్రపతి కావడం మన వర్సిటీకి గర్వ కారణం. ఆనాటి భారత నిర్మా ణంలో వ్యవస్థలనే కాదు, నాలాంటి ఎందరో వ్యక్తుల వ్యక్తిత్వాల ను ఆయన అపూ ర్వ శిల్పాలుగా చెక్కారు. 1948-50 మధ్య నేను ఆంధ్ర విశ్వవిద్యాలయంలో విద్యను అభ్యసించాను. ఐతే అంతకు ముందే డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ తో అనుబంధం ఉంది. మద్రాసు వెళ్లి ఆయనను కలుసుకోవడంతో పాటు, ఆయన వద్ద చాలా ఏళ్లు శిష్యుడిగా కూడా పనిచేశాను. సర్వేపల్లి, మహాత్మా గాంధి రాసిన ఎన్నో పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని ఆర్జించాను. నా 92ఏళ్ల జీవన పయనంలో అడుగడుగునా వారు నేర్పిన విలువలను ఆచరించాను. అందుకే నా ప్రతి అడుగులోనూ వర్సిటీ అనుభవాలు వారు నేర్పిన విలువలే కనిపిస్తాయి.

### సమానత్వమే అభివృద్ధికి వారధి



వంగుటూరి వెంకటరామయ్య

సమాజంలో సమానత్వం వెల్లి విరిసినప్పుడే అభివృద్ధి సామాజిక చైతన్యం వికసిస్తాయి. నేను విద్యార్థులకు చెప్పే మాట ఇదే. సర్వ మతాలు బోధించే సారాంశం ఒక్కటే. ఈ యూనివర్సిటీలో నేర్చుకున్న విజ్ఞానాన్ని, విలువలను, సమానత్వాన్ని విద్యార్థులు బయట వికసింప చేయాలి. అప్పుడే భావితరాల సామాజిక భవిష్యత్తుకు మనం ఉన్నతమైన బాటలు వేసిన వాళ్లం అవుతాం.

# ఏయూలో ఉర్దూ అరబిక్ కోర్సులు ప్రవేశపెట్టాలి

## అఖిల భారత ముస్లిం సంక్షేమ సంఘం ప్రతినిధులు



**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఆంధ్రా యూనివర్సిటీలో ఉర్దూ, అరబిక్ కోర్సులు ప్రవేశపెట్టాలని అఖిల భారత ముస్లిం సంక్షేమ సంఘం ప్రతినిధులు కోరారు. ఈ మేరకు ఏప్రిల్ 3న ఏయూ వీసీ ఛాంబర్‌లో వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డిని కలిసి వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా వీసీని ఘనంగా సత్కరించారు. ఏయూ అభివృద్ధికి వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ముస్లిం సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ షేక్ ఖాదర్ బాబా, ప్రొఫెసర్ షేక్ సమ్‌షుద్దీన్, మహమ్మద్ అస్రాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌ఆర్‌ఎం విద్యార్థులకు ఉపాధి అవకాశాలు

**ఏయూ న్యూస్, ఏప్రిల్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం కామర్స్ మేనేజ్ మెంట్ విభాగంలో హెచ్‌ఆర్‌ఎం కోర్సును అభ్యశిస్తున్న విద్యార్థులకు భారీ వేతనాలతో ఉపాధి అవకాశాలు లభించాయి. అల్ట్రాటెక్ సంస్థలో ఏడాదికి రూ. 7.5 లక్షల వేతనంతో నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. వీరికి ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి తన కార్యాలయంలో నియామక ఉత్తర్వులను అందజేసి అభినందించారు. విశ్వవిద్యాలయానికి పేరు తెచ్చే విధంగా విద్యార్థుల పనితీరు, ప్రగతి ఉండాలన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, విభాగాధిపతి ఆచార్య పి.విశ్వనాథం, ఆచార్య జాలాది రవి, ఆచార్య అరుణ్ కుమార్, బి.మోహన వెంకట రామ్ తదితరులు పాల్గొన్నారు.




### ఏయూ కామర్స్ డిపార్ట్‌మెంట్ సభ్యులుగా

# స్పెసెస్ డిగ్రీ కాలేజి లెక్చరర్లు ఎంపిక

**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం కామర్స్ విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ సభ్యులుగా పాయకరావు పేట శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల అనుబంధ సంస్థ స్పేసెస్ డిగ్రీ కళాశాల కామర్స్ విభాగానికి చెందిన ముగ్గురు అధ్యాపకులు ఎంఎకైనట్లు ప్రిన్సిపాల్ కె. వీర్రాజు తెలిపారు. ఈ మేరకు ఏయూ కామర్స్ విభాగం అధిపతి నుండి కళాశాలకు ఉత్తర్వులు అందినట్లు పేర్కొన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం కామర్స్ విభాగంలో బోర్డ్ ఆఫ్ స్టడీస్ సభ్యులుగా ఎంపికైన స్పేసెస్ డిగ్రీ కళాశాల కామర్స్ విభాగం అధ్యాపకులు పి. భాస్కరరావు, డి. మాణిక్యం, జి.తాతయ్యనాయుడు ఉన్నట్లు తెలిపారు. ఎంపికైన అధ్యాపకులు ముగ్గురు మూడేళ్ల పాటు బోర్డ్ ఆఫ్ స్టడీస్ మెంబర్లుగా కొనసాగుతారని తెలిపారు. ఎంపికైన లెక్చరర్లను కళాశాల అధినేత సీహెచ్.వి.కె. నరసిం హరావు, సంయుక్త కార్యదర్శి సీహెచ్. విజయ ప్రకాష్ ఉపాధ్యాయ బృందం అభినందించారు.







# పర్యావరణాన్ని పరిరక్షించి ప్రగతిశీలురుగా ఎదగండి

## - ఏ విజయ నిర్మల, చైర్మన్, వి యమ్ ఆర్ డి ఎ



**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ప్రగతిశీలురుగా ఎదగండి, పర్యావరణాన్ని పరిరక్షించండి అని వి.యమ్.ఆర్.డి.ఎ చైర్మన్ ఏ విజయ నిర్మల పిలుపునిచ్చారు. ఏప్రిల్ 4న ఉదయం ఏయూ తెలుగు మీడియం హై స్కూల్‌లో నిర్వహించిన వివిధ కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. ముందుగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు పక్షులకు నీరు ఆహారం అందు బాటులో ఉంచే కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే పదవ తరగతి విద్యార్థులకు గణిత ఉపకరణాలు అందజేశారు. అనంతరం గ్రీన్ క్లైమేట్ టీం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన మన భూగోళాన్ని, మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి ఆమె పోస్టర్ను విడుదలచేశారు. అనంతరం విద్యా ర్థులు తేనెటీగలు, హమ్మింగ్‌బర్డ్ కోసం పూల మొక్కల అంట్లు కట్టారు, అలాగే ట్రే నర్సరీలు ఏర్పాటు చేశారు. పిచ్చుకలకు గూళ్లు, వరికంకుల గుత్తులు ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో ఏ విజయ నిర్మల మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకోవాలని మంచి మార్కులు సంపాదించాలని, అదేవిధంగా పర్యావరణం పరిరక్షించు కోవా ల్సిన బాధ్యత వారిపై ఉందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రార్ వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఇటు జ్ఞానాన్ని సంపాదించడమే కాకుండా అటు పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలని ఆరోగ్య కరంగా జీవించాలని కోరారు. మనం మన భూగోళం ఆరోగ్యంగా ఉండేం దుకు సమస్త జీవరాసులని కాపాడుకు నేందుకు నిరంతరం కృషి చేయాలన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ తెలుగు మీడియం హైస్కూల్ ఖ్యాతిని చాటి చెప్పా లన్నారు.

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు సాదక్ హుస్సేన్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాలని, కాలుష్యాన్ని నివారించాలని, విద్యార్థులంతా ఉన్నతంగా చదువుకోవాలని కోరారు.

హై స్కూల్ హెచ్‌ఎం సలోమి మాట్లాడుతూ పదవ తరగతి విద్యా ర్థులు అంతా బాగా చదు వుకొని శత శాతం ఉత్తీర్ణత సాధిం చాలని కోరారు. తామెక్కడ ఉన్నా, ఏ స్థాయికి ఎదిగిన తాము చదువుకున్న ఉన్నత పాఠశాలను మర్చి పోరాదు అన్నారు. ఉపాధ్యా యులు, మౌలానా అబుల్ కలాం ఆజాద్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి డాక్టర్ కాజా మాట్లాడుతూ ఉన్నతంగా ఎదగాలని కోరారు. గ్రీన్ క్లైమేట్‌టీం ప్రతినిధులు సాయి ప్రకాష్, చంద్రిక, జె.వి రత్నం లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు








# విజ్ఞానం విరబూసేలా

**జ్ఞాన సముపార్జనకు**
**ఐఏఎస్ఈ బాటలు**
**విభిన్న కార్యక్రమాలు నిర్వహణ**
**ప్రిన్సిపాల్ ఆచార్య టి.శోభశ్రీ**



**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఐఏఎస్ఇ (ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్ ఇన్ ఎడ్యుకేషన్) విభిన్న కార్యక్రమాలతో ముందుకు సాగుతోంది. జాతీయ విద్యా విధానం విద్యా పునర్నిర్మాణంలో భాగంగా 1986 లో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఐఏఎస్ఇ ఏర్పాటు చేశారు. విద్యా మంత్రిత్వ శాఖ న్యూ ఢిల్లీ 7వ ప్రణాళిక కాలంలో దేశ వ్యాప్తంగా 250 సెకండరీ విద్యా సంస్థలను ఎంపిక చేసింది. వీటిలో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఐఏఎస్ఇ ఒకటి. ముఖ్యంగా ఉపాధ్యాయులను విద్యా కార్యక్రమాలను బలోపేతం చేయడానికి ఈ సంస్థలను అప్‌గ్రేడ్ చేశారు. దీనిలో భాగంగా 50 విద్యా సంస్థలను అడ్వాన్స్ స్టడీ ఇన్ ఎడ్యు కేషన్‌గా అప్‌గ్రేడ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మానవ వనరుల అబి .వృద్ధి మంత్రిత్వ శాఖ 6 విశ్వవిద్యాలయాలను ఎంపిక చేసింది. వాటిలో ఆంధ్ర విశ్వవిద్యాలయం కూడా ఉంది. నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్( ఎన్‌సీటీఇ – ఎస్ఆర్‌సీ) బెంగళూర్ బిఇడిని అమ లు చేసేందుకు అనుమతి ఇచ్చారు. 1990 నుండి ఐఏఎస్ఇలో ఎంఈడీ కోర్సులు అందుబాటులోకి తెచ్చింది. ఇనిస్టిట్యూట్ సెకండరీ స్కూల్ టీచర్లకు ఇన్ సర్వీస్ శిక్షణ అందజేస్తుంది. అలాగే ఎంఈ డీతో పాటు బీఈడి విద్యార్థు లను కూడా ఎడ్ సెట్ ప్రవేశం ద్వారా మెరిట్ ప్రకారం ఇక్కడ అడ్మిషన్ పొందుతారు. ఎంఈడీ కోర్సు ఏఈ సెట్ మెరిట్ ద్వారా అడ్మిషన్ కల్పిస్తారు. దీనిలో భాగంగా విద్యార్థులకు సామాజిక కార్యక్రమాలపై అవగాహన రక్తదాన శిబిరాలు, ఉపాధ్యాయుల దినోత్సవం, తదితర కార్యక్రమాలు ఇక్కడి బీఈడీ ఉపాధ్యాయులకు శిక్షణలో ఒక భాగంగా నిలిచింది.

## జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం



మొదటి విద్యా మంత్రి మౌలానా అబుల్ కలామ్ అజాద్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా నవంబర్ 11న జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహిస్తున్నట్లుఉ ఐఏఎస్ఇ ప్రిన్సిపాల్ ఆచార్య టి. శోభశ్రీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంను 2008 నవంబర్ 11న హెచ్ఆర్‌డీ మినిస్ట్రీ ఆఫ్ విమెన్ రిసోర్స్ డవలప్‌మెంట్ నిర్వహించాలని నిర్ణయించారు. ప్రతి ఏటా ఇక్కడి బీఈడీ విద్యార్థుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

## ఎన్ఎస్ఎస్ సేవా శిబిరాలు



జాతీయ సేవా పథకం బీఈడీ చదువుతున్న విద్యార్థులకు ఈ పథకంపై అవగాహన కలిగి ఉండా లని ఏయూ ఈసీమెంబర్ ఐఏఎస్ఈ ప్రిన్సిపాల్ ఆచార్య టి. శోభశ్రీ పేర్కొన్నారు. 1969 సెప్టెంబర్ 24న ఎన్ఎస్ఎస్‌డే ప్రారంభించారు. విద్యార్థులకు సామాజిక కార్యక్రమాలు అలవాటు చేసే విధంగా తరచూ ఎన్ఎస్ఎస్ క్యాంపులు నిర్వహిస్తున్నాం. ఇందులో భాగంగా శ్రమదానం, పరిశరాల పరిశుభ్రత, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నాం.

## కోవిడ్ పై అవగాహన




విద్యార్థులు తప్పనిసరిగా కోవిడ్‌పై అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రతి ఒక్కరూ మాస్కు ధరించాలి, భౌతిక దూరం పాటించాలి, తరచూ చేతులను శానిటైజ్ చేయించాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. కోవిడ్ సోకిన భయపడకుండా పుష్టికరమైన ఆహారం, సమయానుకూలంగా మందులు వేసుకుంటే కోవిడ్ నుండి బయటపడవచ్చని వివరించారు.

## అమెరికన్ కార్నర్




ఏయూలో ఉన్న అమెరికన్ కార్నర్‌లో 2 రోజుల ఫ్యాకల్టీ వర్క్ షాప్‌లో బిఈడీ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొని ఉమెన్ స్టెమ్, కరెంట్ ట్రెండ్స్‌పై శిక్షణ పొందారు. వీరందరికీ అమెరికన్ కార్నర్ అధికారులు ప్రశంశా పత్రాలు అందించారు.

## స్కిల్ డవలప్‌మెంట్ ప్రోగ్రాం



విద్యార్థులకు లాంగ్వేజ్ నైపుణ్యం ఆవశ్యకతను గుర్తించి, గతేడాది నవంబర్ 24న స్కిల్ డవలప్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ఆచార్య శోభశ్రీ తెలిపారు. ఈ ప్రోగ్రామ్‌కు శిక్షకులుగా బి. గోపీనాథ్ హాజరై భాషా నైపుణ్యంపై శిక్షణ ఇచ్చారు. ఇంగ్లీషు, హిందీ భాషలపై ఉపాధ్యాయులకు పట్టు సాధించాలని సూచించారు. ప్రస్తుతం వస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు పరిజ్ఞానం అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు.

## క్యాంపస్ రిక్రూట్ మెంట్ డ్రైవ్



ఐఏఎస్ఈ ఆధ్వర్యంలో క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించి, 75 మంది ఉపాధ్యాయులకు భాష్యం స్కూల్ రిక్రూట్ మెంట్‌లో ఎంపికయ్యారు. వీరికి ఎంపీ విజయసాయిరెడ్డి, అనకాపల్లి ఎంపీ డాక్టర్ సత్యవతి, వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణ మోహన్, రెక్టార్ కె. సమత, ప్రిన్సిపాల్ ఆచార్య టి. శోభశ్రీ తదితరులు క్యాంపస్ ఇంటర్వ్యూలో ఎంపికైన వారికి ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారు.

## మహిళా దినోత్సవం



ప్రతి ఏటా మార్చి 8న ఐఏఎస్ఈలో మహిళా దినోత్సవం నిర్వహిస్తున్నారు. మహిళా సాధికారత సాధించాలంటే మహిళలు ఉన్నత విద్యలో ప్రతిభ సాధించి, ఉపాధి అవకాశాలను మెరుగు పరచుకోవాలని సూచించారు. ఇందులో భాగంగా ఉన్నత స్థానాలు సాధించిన మహిళల విషయమై విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులను అధికారులు ఘనంగా సత్కరించి, వారిని ప్రోత్సహించారు.

## జాతీయ బాలకా దినోత్సవం

బాలికలకు విద్య ప్రధానమని గుర్తించి, విద్యార్థులకు బాలికా విద్య పై అవగాహన కల్పించారు. ప్రతి ఇంటికీ ఒక ఆడపిల్ల ఉంటే ఆ ఇల్లు కళకళలాడుతుందన్నారు. ఈ విష యం గుర్తించక చాలా మంది గర్భం లోనే ఆడపిల్లలను హతమార్చు తున్నారన్న విషయంపై అవగాహన కల్పించే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ మేరకు భ్రూణహత్యల నివారణ, బాలికా శిశువులపట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై పోటీలు నిర్వహించి, ప్రతిభావంతులకు బహుమతులు అందజేశారు.




## సంక్రాంతి సంబరాలు



భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు విద్యార్థులకు తెలియాల్సిన అవసరాన్ని గుర్తించి బీఈడీ విద్యార్థులు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి కార్యక్రమానికి హాజరయ్యారు. రంగవల్లి పోటీలు నిర్వహించి, ప్రతిభావంతులకు సర్టిఫికెట్‌లు అందజేశారు.

## ప్రిన్సిపాల్ ఆచార్య శోభశ్రీ



నేను బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి కళాశాలలో పలు కార్యక్రమాలు నిర్వహించాను. విద్యార్థులకు అకాడమిక్ పరంగా సిలబస్ పూర్తి చేసే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకున్నాను. ఆచార్య టి. షారోన్‌రాజు, ఆచార్య నాగరాజు కుమార్, డాక్టర్ సోనీ, డాక్టర్ జి. విద్యావతి, డాక్టర్ కె. తిరుమలాంబ, డాక్టర్ వై శ్రీదేవి, డాక్టర్ కె.వి. ప్రశన్న కుమారి, డాక్టర్ ఎం. పుష్పరాజ్యం తదితరులు ఎప్పటికప్పుడు బోధిస్తూ, విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడుతున్నారు.

# పరీక్షల నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలి

## డిగ్రీ పరీక్షల నిర్వహణపై ప్రిన్సిపాల్స్‌కు దిశానిర్ధేశం చేసిన వీసీ ప్రసాద రెడ్డి



**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలల్లో డిగ్రీ పరీక్షల నిర్వహణ సమయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి సూచించారు. ఏప్రిల్7న ఆన్‌లైన్ విధానంలో పరీక్ష కేంద్రాలను కేటాయించిన కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ పరీక్షలకు హాజరైన వారి వివరాలు, గైర్హాజరైన వారి వివరాలు వెబ్‌సైట్‌లో, యాప్ ద్వారా సత్వరం వర్సిటీకి పంపాలని సూచించారు. మూల్యాంకనం అంశంపై అధ్యాపకులకు ప్రిన్సిపాల్స్ అవగాహన కల్పించాలన్నారు. ప్రతీ జవాబు పత్రాన్ని ఎంతో శ్రద్ధతో మూల్యాంకనం చేయాల్సి ఉంటుందన్నారు. మూల్యాంకనంలో తప్పిదాలు దొర్లితే సంబంధిత అధ్యాపకునిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడానికి వెనుకాడమన్నారు. ప్రస్తుతం వినియోగిస్తున్న ఓఎంఆర్ విధానంపై అందరికీ అవగాహన కల్పించారు. బఫర్ ఓఎంఆర్‌ల వినియోగం, జంబ్లింగ్ విధానం, అబ్జర్వర్ల పెంపు, సకాలంలో ఫీజులు చెల్లించడం తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ, మూల్యాంకనంపై ప్రిన్సిపాల్స్ అందించిన పలు సూచనలు అధికారులు స్వీకరించడం, వెంటనే అమలు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు సైతం జారీ చేశారు.

### నిర్లక్ష్యంగా వ్యవహించిన కళాశాలలపై చర్యలు...

గురువారం నిర్వహించిన ఆన్‌లైన్ సమావేశానికి హాజరుకాని కళాశాలల ప్రిన్సిపాల్స్, కరస్పాండెంట్‌లు శుక్రవారం ఉదయం ఏయూ రిజిస్ట్రార్‌ను కలవాలని ఆదేశించారు. వీరిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని రిజిస్ట్రార్‌కు సూచించారు. ముఖ్యమైన సమావేశానికి హాజరు కాకపోవడాన్ని తీవ్రంగా పరిగణించాలన్నారు. సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య వికృష్ణమోహన్, పరీక్షల విభాగం డీన్ ఆచార్య డి.వి.ఆర్ మూర్తి, కంప్యూటర్ సెంటర్ సంచాలకురాలు ఆచార్య కె.రమా సుధ పాల్గొన్నారు.

# నేషనల్ ఎడ్యుకేషనల్ పాలసీ -2020 ఆవిష్కరణ



**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ-2020 ఈక్విటీ అడ్ ఇన్‌క్లూజన్ ఆఫ్ వల్నరబుల్ గ్రూప్ ఇన్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇని ఇండియా అనే పుస్తకాన్ని ఏయూ వీసీ ఆచార్యా పి.వి.జి.డి ప్రసాదరెడ్డి ఆయన ఛాంబర్‌లో ఏప్రిల్ 8న ఆవిష్కరించారు. గత నెల 23, 24 తేదీల్లో నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సు వెబినార్ నిర్వహించారు. ఈ సదస్సులో సమర్పించిన సంకలనాన్ని పుస్తక రూపంలో తీసుకువచ్చారు.

ఈ పుస్తకంలో బలహీన, తక్కువ ప్రాతినిధ్యం ఉన్న వర్గాలు, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడినవారు, మహిళలు, గ్రామీణ జనాభా, వికలాంగులు, (దివ్యాంగులు) మొదలైన వారు ఎదుర్కొంటున్న సమస్యలను విశ్లేషించారు. ఈ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన సమూహాలకు ఉన్నత విద్యను యాక్సెస్ చేయడంలో ఆటంకం కలిగించే అంశాలను హైలైట్ చేశాయి. వారి స్థూల నమోదు నిష్పత్తి జి.ఇ.ఆర్ మెరుగు పరచడానికి చర్యలను సూచించాయి. ఉన్నత విద్యకు సంబంధించి జాతీయ విద్యా విధానం 2020 అమలులో ఉన్న నేపథ్యంలో ఈక్విటీ, చేరిక, నాణ్యమైన విద్యను ప్రోత్సహించడానికి పేపర్‌లు పాలసీ ఫ్రేమ్‌వర్క్‌ను కూడా అందించాయి. సీఎస్ఎస్ఇఐపీ డైరెక్టర్ డా.పి. సుబ్బారావు, ఉద్యోగులు డాక్టర్ శాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# యువత ప్రతిభను ప్రస్ఫుటపరచే వేదిక మెగా జాబ్‌మేళా




## హెచ్‌ఆర్ మేనేజర్ల సమావేశంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి

**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** యువతకు ఉపయుక్తంగా ఈ నెల 23,24 తేదీలలో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి పేర్కొన్నారు. ఏప్రిల్ 8న ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో వివిధ సంస్థల హెచ్‌ఆర్ మేనేజర్లతో వర్చువల్ విధానంలో వీసీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తయారు చేసిన నూతన విద్యా విధానం 2020ని పూర్తిస్థాయిలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అమలు చేస్తోందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డిలు యువతను అన్ని రంగాలలో రాణించే విధంగా తీర్చిదిద్దుతూ, విద్యాపరంగా, నైపుణ్యాలు పరంగా ఉన్నతంగా తీర్చిదిద్దుతూ మెరుగైన ఉపాధిని కల్పించే దిశగా కృషిచేస్తున్నారన్నారు. దీనిలో భాగంగా రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి ఆధ్వర్యంలో ఏయూ ప్రాంగణంలో మెగా జాబ్‌మేళాను నిర్వహిస్తున్నామన్నారు. దేశ ప్రధాని, రాష్ట్రముఖ్యమంత్రి కోరుకున్న విధంగా యువతకు ఉపాధిని అందించడం జాబ్‌మేళా ప్రధాన ఉద్దేశమన్నారు. నిరుద్యోగ యువతలోని ప్రతిభ పాటవాలను వెలికితీసే విధంగా విభిన్న సంస్థలకు ప్రతిభావంతులైన యువతను అందిచడం జరుగుతుందన్నారు. ఉత్తరాంధ్ర యువత ప్రతిభావంతులని, వీరు కష్టించి పని చేసే తత్వం, అపార ప్రతిభను కలిగి ఉంటారన్నారు. ఎక్కువ మంది నిరుద్యోగ యువతకు ఉపాధిని కల్పించే ఉద్దేశంతో ఈ జాబ్‌మేళా నిర్వహించడం జరుగుతోందన్నారు. ఉపాధిని అందించే ఇంటర్వ్యూలు జరిగే ప్రదేశం ముందుగానే వెబసైట్‌లో పొందుపరచాలన్నారు. తద్వారా అభ్యర్థులు సులభంగా సంబంధిత సంస్థలకు ఇంటర్వ్యూలకు హాజరు కావడం సాధ్యపడుతుందన్నారు. ఎంపికైన విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో నియామక పత్రాలను అందిస్తామన్నారు. రాష్ట్రంలో హ్యాపీనెస్ ఇండెక్స్ పెంపొందించే దిశగా ఇవి నిలుస్తాయన్నారు. సమావేశంలో వందకుపైగా సంస్థల హెచ్‌ఆర్ మేనేజర్లు పాల్గొన్నారు. 23,24 తేదీలలో జరిగే జాబ్‌మేళాకు 150 కిపైగా సంస్థలు రావచ్చునని అంచనా వేస్తున్నారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర యువత సృజనాత్మక ఆలోచనలతో పనిచేస్తారన్నారు. వీరిలో నాయకత్వ లక్షణాలు, సామర్థ్యాలు అధికంగా ఉంటాయన్నారు. విద్యార్థులకు ఉపయుక్తంగా నగరం మధ్యలో ఏయూ వేదికగా దీనిని నిర్వహిస్తున్నామన్నారు. జాబ్‌మేళా నిర్వహణకు అవసరమైన అన్ని మౌలిక వసతులను కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, ఆచార్య బి.మోహన వెంకట రామ్, మిలీనియం శ్రీధర్ రెడ్డి, డాక్టర్ ఎన్.ఎం యుగంధర్, మధుసూధన రావు తదితరులు పాల్గొన్నారు.



# ఈ వారం డాక్టరేట్లు

## వాతావరణ శాస్త్రంలో పాపారావుకు పీహెచ్‌డీ



**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** వాతావరణ శాస్త్రం విభాగంలో పరిశోధనలు చేసిన గంటా పాపారావుకు ఆంధ్ర యూనివర్సిటీ పీహెచ్‌డీ ప్రదానం చేసింది. అధిక పనితీరు గల కంప్యూటర్లు ఉపయోగించి బంగాళాఖాతంలో తుఫానుల సమయ సూచన, అంచనా, తుఫానుల కదలికలు, తుపానుల తీవ్రత అనే అంశంపై సీనియర్ ఆచార్యులు ఎస్.ఎస్.వి.ఎస్. రామకృష్ణ పర్యవేక్షణలో గంటా పాపారావు పరిశోధనలు చేశారు. ఈ మేరకు ఆయనకు ఆంధ్రా యూనివర్సిటీ పీహెచ్‌డీ ప్రదానం చేసింది. ఏయూ వీసీ పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి పీహెచ్‌డీ సర్టిఫికెట్ అందజేసి, అభినందనలు తెలిపారు.

## కామర్స్ మరియు మేనేజిమెంట్‌లో ఉత్తమ్ సాగర్‌కు పీహెచ్‌డీ



**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం కామర్స్ మరియు మేనేజిమెంట్ విభాగం పరిశోధక విద్యార్థి కురేళ్ల ఉత్తమ్ సాగర్‌కు యూనివర్సిటీ డాక్టరేట్ లభించింది. ఆచార్య ఎన్.కిషోర్ బాబు పర్యవేక్షణలో "ఎంప్లాయి మోటివేషన్ అండ్ పెర్‌ఫార్మెన్స్(ఏ రిఫరెన్స్ టు పెరసెప్షన్స్ ఎంప్లాయీస్ ఇన్ విశాఖపట్నం పోర్టు ట్రస్టు) అనే అంశంపై విశ్లేషణాత్మకంగా పరిశోధన జరిపినందుకు ఈ డాక్టరేట్ లభించింది. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి పీహెచ్‌డీ సర్టిఫికెట్ అందజేసి, అభినందించారు.

## హిందీ విభాగంలో బొజ్జ గీతికకు డాక్టరేట్




**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఆంధ్ర విశ్వ విద్యాలయంలో హిందీ విభాగం పరిశోధక విద్యార్థి బొజ్జ గీతికకు డాక్టరేట్ లభించింది. పూర్వ ఆచార్యులు స్వర్గీయ సాగి అప్పల సూర్యనారాయణశర్మ పర్యవేక్షణలో "సామాంకు టోపీకి కహానియోం మే చిత్రత సమస్యాయేప్" అనే అంశంపై జరిపిన పరిశోధనకు ఈమెకు డాక్టరేట్ లభించింది. ఈ పరిశోధన గ్రంథంలో గ్రామీణ ప్రతుల జీవన విధానాన్ని యాధార్థంగా చిత్రీకరించారు. మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి వారి జీవన విధానాన్ని కళ్లకు కట్టినట్లు చూపించారు. ఇంటా బయటా స్త్రీలు ఎదుర్కొంటున్న మానసిక, శారీరక సమస్యలను కూలంకషంగా పేర్కొన్నారు. ఈ మేరకు ఏప్రిల్ 3న ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి డాక్టరేట్ సర్టిఫికెట్ ప్రదానం చేసి అభినందించారు.

# క్రీడలు సాధన వలన మంచి ఆరోగ్యం

### రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణమోహన్



**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** క్రీడలు సాధన వలన మంచి ఆరోగ్యం చేకూరుతుందని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ అన్నారు. ఏయూ జిమ్నాజియంలో కిక్ బాక్సింగ్ పురుషుల పోటీలకు రిజిస్ట్రార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కిక్‌బాక్సింగ్ క్రీడను ప్రాక్టీస్ చేసిన వారికి మంచి స్టామినా తోపాటు చురుకుదనం ఉంటుందన్నారు. ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ ఆచార్య ఎన్. విజయమోహన్ మాట్లాడుతూ ఇక్కడ ప్రతిభ సాదించిన వారు ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటీ పోటీలకు అర్హులు అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ ఎ.పల్లవి. డాక్టర్ ఎల్.బి. కళాశాల వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ వై శ్రీనివాసరావు, రఘు కళాశాల పిడి డాక్టర్ సూర్యనారాయణరాజు, కోచ్ చిన్నారావు. కోచ్ ఆనందబాలు, డాక్టర్ జయలక్ష్మి, కోచ్‌లు పాల్గొన్నారు .



## క్రీడలు స్నేహభావాన్ని పెంచుతాయి : ఈసీ మెంబర్ ఆచార్య టి. శోభశ్రీ



**ఏయూ న్యూస్, ఏప్రిల్:** క్రీడలు స్నేహభావాన్ని పెంచుతాయని ఏయూ ఎగ్జిక్యూటివ్ మెంబర్, ఐఎ-ఎస్ఇ ప్రిన్సిపాల్ ఆచార్య టి. శోభశ్రీ అన్నారు. గురువారం ఏయూ గోల్డెన్ జూబ్లీ క్రీడా మైదానంలో ఏయూ లెవెన్స్‌కి ఎంపిఇడి సీనియర్ విద్యార్థులకు జరిగిన క్రికెట్ ఫైనల్స్ లో ఏయూ లెవెన్స్ విజేతగా నిల్చింది. ఈ సందర్భంగా క్రీడాకారులకు ట్రోఫీలు అందించి అభినందనలు తెలిపారు. విద్యార్థులు తప్పనిసరిగా ఏదోక క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. ఏయూ డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్, స్టూడెంట్ ఎఫైర్ డీన్ ఆచార్య ఎన్. విజయమోహన్ మాట్లాడుతూ పది రోజులు పాటు జరిగిన వివిధ విభాగాల ఇంట్రా మ్యురల్స్ ఫైనల్స్ లో ఏయూ లెవెన్స్ అద్భుతంగా బ్యాటింగ్ చేసి విజేతగా నిలవడం పట్ల ప్రశంసించారు. ఎంపిఇడి ముందుగా టాస్ గెలిచి బ్యాటింగ్ ను ఎంచుకుంది. 12 ఓవర్లలో 7 వికెట్లు నష్టానికి 74 పరుగులు చేసింది.

అనంతరం ఏయూ లెవెన్స్ బ్యాటింగ్ దిగి 10.3 బాల్స్ ఆడి 5 వికెట్లు నష్టానికి 76 పరుగులు చేసి విజేతగా నిల్చింది. ఈ కార్యక్రమంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్డ్ స్టడీస్ ఎడ్యుకేషన్ విద్యార్థులు బి. గంగాదర్, వై. అప్పలరాజు తోపాటు పిడి లక్ష్మయ్య, ఐఎఎస్ఇ అధ్యాపకులు పాల్గొన్నారు



# ఖేలో ఇండియాకు ఏయూ క్రీడాకారుల ఎంపిక

### ఐఎఎస్ఈ ప్రిన్సిపాల్ ఆచార్య టి. శోభాశ్రీ



**ఏయూ న్యూస్, ఏప్రిల్:** క్రీడాకారులు ప్రతిభ సాధించినప్పుడే వారికి ఉన్నతావకాశాలు దక్కుతాయని ఏయూ ఐఎఎస్ఇ ప్రిన్సిపాల్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆచార్య టి. శోభశ్రీ అన్నారు. ఏప్రిల్ 8న కరాటేలో ప్రతిభ సాధించిన క్రీడాకారులను ఆమె అభినందించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడలకు ప్రోత్సాహం కల్పిస్తుందని, క్రీడా కోటాలో భాగంగా ఉద్యోగాలు పొందుతున్నారన్నారు. ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్.విజయ్ మోహన్ మాట్లాడుతూ ఆంధ్ర విశ్వ విద్యాలయం నుండి హరియానాలోని కురుక్షేత్ర యూని వర్సిటీలో మహిళల కరాటే పోటీల్లో పాల్గన్న విశాఖ ఉమెన్ డిగ్రీ కాలేజీ విద్యార్థి కృష్ణప్రియ(డిగ్రీ సెకండి యర్)ఏవీఎన్ కాలేజి బి. లీలావతి(బీఎస్సీ సెకండియర్) డాక్టర్ ఎల్ బి కళాశాల నుండి డి. వాణి(బీకాం సెకండియర్), ఆదిత్య డిగ్రీ కాలేజి నుండి ఎం. గాయత్రి(బీఎస్సీ థర్డ్ ఇయర్) ఖేలో ఇండియాకు ఎంపిక య్యారన్నారు.

ఈ సందర్భంగా క్రీడాకారులను అభినందించారు. అలాగే ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ ఎ.పల్లవి, కరాటే కోచ్ చిన్నారావు, పి.డి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఐఎస్ సర్టిఫికేట్ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు డైరెక్టర్ ఆచార్య ఎన్.విజయమోహన్ అభినందనలు



**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** నేతాజి సుబాష్ నేషనల్ ఇనిస్విట్ ఆఫ్ పాటియాల ఆరు వారాల తైక్వాండో కోర్సు జనవరి నుంచి మార్చి 22 వరకు చేసారు. ఈ సందర్భంగా సాయిక్ ఆలీ, పి. మురళీ కృష్ణలను ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్ విజయమోహన్ అభిందించారు. ఏప్రిల్ 6న ఏయూస్టూడెంట్ ఎఫైర్స్ డీన్ కార్యాలయంలో విద్యార్థులు కలిసిన నేపథ్యంలో వీరంతా మంచి ఉపాధి కల్గిన కోర్సు చె యడం జరిగిందని పేర్కొన్నారు. ఏయూ వ్యాయామ విద్యావిభాగం హెడ్ డాక్టర్ ఎ. పల్లవి విద్యార్థులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఇడి విద్యార్థి శ్రీను తదితరులు పాల్గొన్నారు .

ఉగాది పురస్కరించుకుని శుభకృత్ నామ సంవత్సర శుభాకాంక్షలను ఏయూ వీసీ పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి కి ఏయూ ఇసి మెంబర్ ఆచార్య టి. శోభాశ్రీ తదితర ఆచార్యులు తెలి యజేసారు.



శుభకృత నామ ఉగాది వేడుకలను పురస్కరించుకుని ఆచార్య ఎన్.ఎ.డి. పాల్ ఏయూ వీసీ పి.వి.జి.డి. ప్రసాద రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వీసీ ప్రాసాదరెడ్డి సారధ్యంలో వర్సిటీ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.



## సెక్యూరిటీ ఉద్యోగులకు వ్యాయామం తప్పని సరి

### చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ ఖాన్



**ఏయూ న్యూస్, ఏప్రిల్:** సెక్యూరిటీ విభాగంలో పనిచేసేవారికి వ్యాయామం తప్పని సరి అని చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ ఖాన్ తెలిపారు. ఏయూ గోల్డాన్ జూబ్లీ క్రీడా మైదానంలో ఏయూ సెక్యూరిటీ ఉద్యోగులతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ సెక్యూరిటీ ఉద్యోగులు ఫిట్‌గా ఉండాలని ఇందుకు ప్రతి రోజు వ్యాయామం చేయాలని, వారంలో ఒకరోజు కవాతు నిర్వహిస్తున్నామని సూచించారు.

Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422